ప్రజాశక్తి

శుక్రవారం 15 నవంబర్ 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

ప్రజా సమస్యలపై నిరసన సెగ

◆ధర్నాలతో దద్దరిల్లిన రెవెన్యూ కార్యాలయాలు ◆ముగిసిన సిపిఎం ప్రజాపోరు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి నిరసన సెగ తగిలింది. ధర్నాలతో రెవెన్యూ కార్యాలయాలు దద్దరిల్లాయి. అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలపై అత్యాచారాలు, జమిలి ఎన్నికల విధానానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యాన ఈనెల 8వ తేదీ నుండి నిర్వహించిన ప్రజాపోరు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లోని కలెక్టర్ కార్యాలయాలు, మండల తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈనిరసనల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్లకార్డులు, ఫ్లెక్సీలు, జెండాలు చేతబట్టి "పెంచొద్దు...పెంచొద్దు విద్యుత్ చార్జీలను, నిరసించండి ప్రజావ్యతిరేక విధానాలను" అంటూ పెద్దపెట్టున నినదించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌తోపాటు ఎ.కొండూరు, రెడ్డిగూడెం, వత్సవాయి, కంచికచర్ల, ఇబ్రహీంపట్నం, నందిగామ, తిరువూరు, విస్సన్నపేట, వీరులపాడు, జగ్గయ్యపేట తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. అలాగే కృష్ణాజిల్లా ఉంగుటూరు, మోపిదేవి, బాపులపాడు, మొవ్వ, చల్లపల్లి, కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, మచిలీపట్నం, అవనిగడ్డ, కోడూరు, తోట్లవల్లూరు, పామర్రు తహశీల్దారు కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టారు. అనంతరం రెండు జిల్లాల్లోని ఆయా మండలాల్లో తహశీల్దార్లకు, అధికారులకు సిపిఎం నేతలు వినతిపత్రాలు సమర్పించారు. ఈధర్నాల్లో సిపిఎం నేతలు మాట్లాడుతూ అధిక ధరలను తగ్గించాలని, విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కారు చౌకగా మద్యం ఇవ్వడంకాదని, నిత్యావసరాలను చౌకగా ఇవ్వాలని అన్నారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసుకోవడం కాదు...ముందు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4నెలల్లోనే ప్రజలు ఆందోళన బాట పట్టాల్సి వస్తోందన్నారు. ఇసుక మాఫియాతో ప్రజలకు, భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు సమస్త సంపదను కార్పొరేట్లకు కట్టబెడ్తున్నాయని విమర్శించారు. విజయవాడలో కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, కె శ్రీదేవి, అంద్ర మాల్యాద్రి, సిటీ నాయకులు బి.రమణరావు, బోయి సత్యబాబు, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో కలెక్టరేట్ వద్ద డిఆర్‌ఒకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, సిహెచ్.బాబూరావు, డి.కాశీనాథ్ తదితరులు



కృష్ణాజిల్లా ఉంగుటూరు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు టి.వి.లక్ష్మణస్వామి తదితరులు

నేటి నుండి అమరావతి బాలోత్సవం

7వ పిల్లల పండుగ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండుగ శుక్రవారం ప్రారంభమవుతుంది. ఈనెల 17వ తేదీ వరకూ విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగే ఈ పిల్లల పండుగ ప్రారంభోత్సవ సభ ఉదయం 10 గంటలకు జరుగుతుంది. సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు పిల్లల పండుగను ప్రారంభిస్తారు. ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ గద్దె రామమోహనరావు, విశిష్ట అతిథులుగా ఎస్‌బిఐ డిజిఎం మనీష్ కుమార్ సింగ్, క్రెడాయ్ అధ్యక్షులు దాసరి రాంబాబు, పివిఆర్ గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ తుమ్మల వంశీ తదితరులు పాల్గొంటారు. ఈనెల 16వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు బహుమతి ప్రదాన సభ, అలాగే 17వ తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ముగింపు సభ జరుగుతాయని బాలోత్సవం గౌరవాధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.పి.రామరాజు, రామిశెట్టి కొండలరావు తెలిపారు.

17న 'జ్ఞానజ్యోతి' పురస్కార ప్రదానోత్సవ సభ

ప్రజాశక్తి - విజయవాడ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తెలుగు భాషా సాహిత్య రంగానికి విశేష సేవలందించేవారికి ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఏటా ఇచ్చే 'జ్ఞానజ్యోతి' పురస్కార ప్రదానోత్సవ సభ ఈనెల 17వ తేదీ సాయంత్రం 5.30లకు ఎంజి రోడ్డులోని రాఘూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుతుందని సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, కార్యదర్శి సిహెచ్.శర్మ తెలిపారు. ప్రముఖ పరిశోధకులు, రచయిత ఆచార్య వెలమల సిమ్మన్నకు పురస్కారం అందిస్తామని తెలిపారు. సంఘం అధ్యక్షులు డాక్టర్ చిల్లర భవానీదేవి, గౌరవాధ్యక్షులు డాక్టర్ పాపినేని శివశంకర్, ఉపాధ్యక్షులు ఎ.జయప్రకాష్, గ్రంథాలయ అధికారి కె.రమాదేవి పాల్గొంటారు.

ట్రాఫిక్ టెర్రర్

- నియంత్రణలో పోలీసుల వైఫల్యం
- ఏరులై పారుతున్న గంజాయి, మద్యం
- చెలరేగిపోతున్న అసాంఘిక శక్తులు



ప్రజాశక్తి - విజయవాడ : ఇటీవల కాలంలో భారీగా పెరిగిన వాహనాల రాకపోకలతో నగరంలో విపరీతమైన రద్దీ పెరిగిపోయింది. నగరంలో వాహనాల నియంత్రణ లేకపోవడంతో ప్రజలు నానా కష్టాలూ పడుతున్నారు. కనీసం సిగ్నల్ పాయింట్ల వద్ద కూడా వాహనాలు అడ్డూఅదుపులేకుండా వెళ్లిపోతున్నాయి. పలుచోట్ల ట్రాఫిక్ పోలీసులు ఉన్నా నియంత్రణ చేయలేకపోతున్నారు. తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్‌ను అదుపు చేయలేక చేతులెత్తేస్తున్నారు. దీంతో సిగ్నల్ పాయింట్ల వద్ద కూడా వాహనాలు భారీగా నిలిచిపోతున్నాయి. నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. తరచూ వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ వద్ద ప్రధాన జాతీయ రహదారి (చెన్నై - హైదరాబాద్)పై ఏనిమిషంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఈ రహదారిపై భారీ వాహనాల దగ్గర నుంచి ఆర్‌టిసి బస్సులు, ఇతర వాహనాలు, ఆటోలు, ద్విచక్రవాహనాలు గంటకు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతోపాటు బస్టాండ్ ఆర్చ్ వద్ద అవుట్ గేటు సమీపంలో రహదారిపైనే ఆటోలను, హైదరాబాద్‌కు వెళ్లే ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, ఇతర వాహనాలను సైతం జాతీయ రహదారిపైనే నిలుపుదల చేసి ప్రయాణీకులను ఎక్కించుకుంటున్నారు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్ దగ్గర నుంచి రాజీవ్‌గాంధీ పార్కు వరకు రాత్రి సమయంలో ట్రాఫిక్ భారీగా నిలిచిపోతోంది. దీంతో బస్టాండ్ ఇన్ గేటు, అవుట్ గేటు, పోలీస్‌స్టేషన్ ఇలా ప్రతి జంక్షన్లో రోడ్డు దాటాలంటే ప్రజలు హడలెత్తిపోతున్నారు. ఎటువైపు నుంచి ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందో అన్నట్లు ఇక్కడ ట్రాఫిక్ రద్దీ టెర్రర్ పుట్టిస్తోంది. మంగళవారం రాత్రి బస్టాండ్ వద్ద బస్సు ఢీకొని ఓ వ్యక్తి మరణించాడు. రాజీవ్‌గాంధీ పార్కు సెంటర్ నుంచి కనకదుర్గ వారధి వరకు నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. ప్రజల ప్రాణాలు పోతూనే ఉన్నాయి. అయినా ట్రాఫిక్ నియంత్రణకు ఇటు పోలీసులుగానీ, అటు ఆర్‌టిసి సెక్యూరిటీ సిబ్బందిగానీ స్పందించడంలేదు. పొదుపు పేరుతో గత కొంత కాలం నుంచి ఆర్‌టిసి పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీతో పాటు ట్రాఫిక్ నియంత్రణ సిబ్బందిని పూర్తి స్థాయిలో ఆర్‌టిసి యాజమాన్యం తగ్గించి వేసింది. అలాగే కృష్ణలంక పోలీసు సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేరని, సగం మందే ఉన్నారని, దీంతో ట్రాఫిక్‌ను నియంత్రణ చేయలేకపోతున్నామని స్వయంగా సంబంధిత స్టేషన్‌లోని పలువురు అధికారులే చెబుతున్నారు.

విచ్చలవిడిగా మద్యం, గంజాయి అమ్మకాలు

మరోవైపు ఆర్‌టిసి బస్టాండ్, పద్మావతి ఘాట్, స్వర్ణపురి రోడ్డు, కృష్ణలంక ఫీడర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గంజాయి, మద్యం వంటివి ఎక్కడ పడితే అక్కడ...ఎప్పుడంటే అప్పుడు సులువుగా దొరుకుతున్నాయి. బస్‌స్టేషన్ ఎదురు కృష్ణలంక ఫీడర్ రోడ్డులో కొద్ది దూరంలోనే రెండు బార్ అండ్ రెస్టారెంట్లు ప్రతి రోజూ 24 గంటలూ మద్యం విక్రయాలు సాగిస్తుండడంతో ఆయా ప్రాంతాలు మందుబాబులతో కిటకిటలాడుతున్నాయి. ఇళ్లమధ్యలోనే ఉన్న ఈ బార్ల నుండి మందుబాబులు మద్యం కొనుక్కొని సమీపంలోని నివాసాల వద్దే ఫుల్‌గా తాగుతూ...తూగుతూ...వీరంగం సృష్టిస్తుంటారు. ఎవరైనా స్థానికులు వీరిని ఏమాత్రం కదిలించినా నోటికొచ్చినట్లు

(మిగతా 2లో)

గౌతంరెడ్డిపై రౌడీషీట్, పిడియాక్ట్‌కు త్వరలో నిర్ణయం

- ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు వెల్లడి
- భూ కబ్జా, హత్యాయత్నం కేసులో ఐదుగురి కోసం గాలింపు

ప్రజాశక్తి - విజయవాడ : గతంలోని పలు కేసులతోపాటు సత్యనారాయణపురంలోని భూకబ్జా, హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్న వైసిపి నాయకులు, ఏపి ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డిపై మళ్లీ రౌడీ షీట్, పిడి యాక్ట్ ప్రయోగంపై త్వరలో ఉన్నతాధికారులతో సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు తెలిపారు. నగరంలోని సిపి కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ సత్యనారాయణపురంలో నివాసం ఉంటున్న గండూరి ఉమామహేశ్వర శాస్త్రికి చెందిన భూమిని కబ్జాచేయడంతోపాటు ఆయనను హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. భూకబ్జా, హత్యాయత్నం వ్యవహారంలో పి.గౌతం రెడ్డి కీలకంగా ఉన్నారని తెలిపారు. ఈ కేసులో గౌతంరెడ్డితోపాటు శాస్త్రి హత్యకు ఒప్పందం కుదిర్చిన అనిల్, పఠ్వీరాజ్, బిట్ర పురుషోత్తం, బండ శ్రీనును ఇంకా అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఈ ఐదుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరికోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. గతంలో గౌతంరెడ్డిపై ఉన్న కేసులను కూడా తిరిగి తెరవడానికి నిర్ణయించినట్లు తెలిపారు.

గౌతంరెడ్డిపై 42 క్రిమినల్ కేసులు

1988 నుండి ఇప్పటి వరకు పూనూరు గౌతంరెడ్డిపై ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో 42 క్రిమినల్ కేసులు నమోదయ్యాయని సిపి తెలిపారు. రెండు హత్య కేసులు, రెండు హత్యాయత్నం కేసులు, ఒక డెకాయిటి కేసు, రెండు రాబరీ కేసులు, రెండు చీటింగ్ కేసులతోపాటు కొట్లాటలు, దౌర్జన్యం వంటి ఐపిసి కేసులు, ప్రత్యేక చట్టాల కింద 34 కేసులు నమోదయ్యాయని తెలిపారు. సత్యనారాయణపురం పోలీసుస్టేషన్లో 23, సూర్యారావుపేటలో 8, అజిత్ సింగ్‌నగర్ లో 4, వన్‌టౌన్‌లో 1, గవర్నర్‌పేటలో 1, కృష్ణలంకలో 2, నున్న పోలీస్ స్టేషన్‌లో 3 నమోదయ్యాయని వివరించారు. గతంలో ఆయనపై రౌడీ షీట్ కూడా ఉండేదన్నారు. తన నేర చరిత్రకు రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని పెద్దఎత్తున సెటిల్మెంట్లు, ఆస్తుల కబ్జా వంటివి చేశారని తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్ తదితర ప్రభుత్వ వ్యవస్థలను తనతోపాటు తన అనుచరులతో బెదిరించి అక్రమ మార్గాల్లో ఆస్తులు సంపాదించారని తెలిపారు. ఈనేపథ్యంలోనే సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులోని గౌతంరెడ్డి ఇంటి సమీపంలో

(మిగతా 2లో)



నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మెషిన్ 2.0 కమిటీ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్ర ప్రభుత్వ సహకారంతో నగరంలో నిర్వహిస్తున్న నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ 2.0 పైలట్ ప్రాజెక్ట్‌పై విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం విఎంసి ప్రధాన కార్యాలయంలో మొదటి సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ అయిన కమిషనర్ ధ్యానచంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ అయినా కన్స్ట్రక్షన్, ట్రాన్స్పోర్ట్, కేర్, డొమెస్టిక్, వేస్ట్ వర్కర్స్ గ్రూప్ల ఏర్పాటు నిర్వాహణకు ఏర్పడిన ఈ కమిటీ ద్వారా ప్రజలకు నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మెషిన్ 2.0 ద్వారా లబ్ది కలిగే చర్యలు త్వరితగతిన మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి.వెంకటనారాయణ, జాయింట్ డైరెక్టర్ (అమత్)డాక్టర్ కేబిఎస్ఎన్ లత, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్) కె.ప్రియాంక, అడిషనల్ లేబర్ ఆఫీసర్ బి. కష్ణకుమార్, ఆర్టీవో కె.వెంకటేశ్వరరావు, ఎసిపి (వెస్ట్) ఎస్వీఎస్కే దుర్గారావు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐ సి డి ఎస్) జీ. ఉమాదేవి, ఎస్ ఎం ఎం (మెప్మా) ఆర్. ఆదినారాయణ, ఎన్‌యుఎల్‌ఎం కన్సల్టెంట్ డాక్టర్ కష్ణయ్య, విఎం సి (యుసిడి) టెక్నికల్ ఎక్స్పర్ట్స్ డాక్టర్ ఫణి కుమార్ పాల్గొన్నారు.

17 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి న్యాయమూర్తి జరిమానా విధించారు. 2వ, 4వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 17 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను గురువారం సంబంధిత కోర్ట్‌లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి లెనిన్ బాబు ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, 10 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

వైసిపికి 11 సీట్లు మిగలవు : షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : అసెంబ్లీలో తనకు ఉన్న 11 సీట్లను నిలుపుకునే స్థితిలో వైసిపి లేదని ఎపి పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల విమర్శించారు. గుర్తింపులేనిది కాంగ్రెస్ పార్టీకి కాదని, వైసిపికని అన్నారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు నివాళులర్పించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీట్లు రానందున తాము అసెంబ్లీకి వెళ్లలేమని, అయితే వైసిపికి 11 సీట్లు వచ్చినా శాసనసభకు వెళ్లకపోతే తమకూ, వారికీ తేడా లేనట్లేనని అన్నారు. దీనిపై ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలన్నారు.

నేడు జోయా లుక్కాస్‌లో జాబ్ మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ – సీడాప్ సంయుక్త అధ్వర్యాన శుక్రవారం విజయవాడ బందరురోడ్డులోని జోయాలుక్కాస్ జ్యూయలరీలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఈజాబ్ మేళాలో జోయా లుక్కాస్ జ్యూయలరీ కంపెనీకి సంబంధించి సేల్స్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ ట్రైనీ ఓపెనింగ్స్‌కు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. 18 నుండి 25 ఏళ్ల నిండి ఏదైనా డిప్లొమా, గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులని, అభ్యర్థులు https://tinyurl.com/jobmela-naipunyam లింక్‌లో రిజిస్టరయి సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ పాటు ఆధార్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, వివరాలకు 0866 2491916, 8978777585 నంబరులో సంప్రదించాలని సూచించారు.

శిక్షణ పొందిన డ్రైవర్లకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత మహిళా పారిశ్రామికవేత్తల సమాఖ్య (కాన్ఫెడరేషన్ ఆఫ్ విమెన్ ఎంటర్ ప్రెన్యువర్స్ ఆఫ్ ఇండియా) ఏపీ చాప్టర్ అధ్యక్షురాలు చిగురుపాటి రాధిక గురువారం ది కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి మోడల్ డ్రైవింగ్ స్కూలు (అంపాపురం)లో 32 రోజులపాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 1076, 77 బ్యాచీల ట్రెయినీలకు సర్టిఫికెట్లు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షులు నాగమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ సొసైటీ అధ్యక్షులు కోనేరు వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ట్రాఫిక్ టెర్రర్

దుర్భాషలాడుతున్నారు. దాడి చేసే ప్రమాదం కూడా ఉండడంతో స్థానికులు భీతిల్లిపోతున్నారు. మందుబాబులను ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం షాపులు, మద్యంబాబుల నియంత్రణ ఏమో కానీ వాటికి అనుబంధంగా కృష్ణలంక ప్రాంతంలో పెద్దఎత్తున బెల్టు షాపులు యథేచ్ఛగా సాగుతున్నాయి. పద్మావతి ఘాట్, స్వర్గపురి రోడ్డు, ఆర్‌టిసి బస్‌స్టేషన్, ఫీడర్ రోడ్డు తదితర ప్రాంతాలు మందుబాబులు, గంజాయిగాళ్లకు అడ్డాగా మారిపోయాయి. చీకటి పడితే స్వర్గపురి రోడ్డు, పద్మావతి ఘాట్ ప్రాంతాల్లో పురుషులు సైతం తిరగడానికి వీలులేని దుస్థితి నెలకొంది. ఇక్కడ విధులు నిర్వహించే కొంతమంది పోలీసు సిబ్బంది కూడా మద్యం, గంజాయిగాళ్లకు భయపడి ధైర్యంగా విధులు నిర్వహించలేని పరిస్థితి ఉంది. అల్లరిమూకలు ఫుల్‌గా మద్యం, గంజాయి మత్తులో జోగుతుంటారని, ఇటువంటి పరిస్థితుల్లో చూస్తూ...చూస్తూ తమ ప్రాణాలపైకి తెచ్చుకోలేము కదా అని పోలీసులు వ్యాఖ్యానిస్తున్నారంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మద్యం షాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఓవైపు ట్రాఫిక్ రద్దీ, మరోవైపు గంజాయి, మద్యం విక్రయాలు, బ్లేడ్ బ్యాచ్, అసాంఘిక శక్తులు పెరిగిపోతూ కృష్ణలంక ప్రాంత ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు.

గౌతంరెడ్డిపై రౌడీషీట్, పిడి యాక్ట్‌కు త్వరలో నిర్ణయం

ఉమామహేశ్వరశాస్త్రికి చెందిన కోట్లాది రూపాయల విలువైన స్థలాన్ని ఆక్రమించి అధికారుల వద్ద నుండి అనుమతులను పొందారని, అంతేగాక ఆ అనుమతులకు భిన్నంగా గౌతంరెడ్డి ఆ స్థలంలో భవనం నిర్మించారని తెలిపారు. దీనిపై బాధితులు శాస్త్రి... ఆ భవనం కూల్చివేతకు కోర్ట్‌లో పిటిషన్ వేశారని, ప్రస్తుతం ఆ కేసు విచారణలో ఉందని తెలిపారు. ఇటీవల తనకు జరిగిన అన్యాయం గురించి బాధితుడు శాస్త్రి సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులను చూసి గౌతంరెడ్డి తన అనుచరుల ద్వారా కొంతమంది యువకులకు పెద్ద మొత్తంలో డబ్బును ఎరగా చూపి అక్టోబర్ 31న దీపావళి రోజున ఆయనను బెదిరించారని తెలిపారు. కొంతమందిని శాస్త్రి ఇంటికి పంపి స్థలం గురించి మరిచిపోవాలని, కోర్టులో వేసిన కేసును వెనక్కి తీసుకోవాలని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని బెదిరించినట్లు తెలిపారు. తనకు జరిగిన అన్యాయంపై మరోసారి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో రెచ్చిపోయిన గౌతంరెడ్డి ఈనెల 6న సదరు యువకులను రెండు బైక్‌లు, కారులో శాస్త్రి ఇంటికి పంపి కొట్టించి హత్యాప్రయత్నం చేశారని తెలిపారు. ఈ

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా నందిగామ గ్రామ కాపురస్థులు లచ్చిరెడ్డి వెంకట శ్రీనివాసరావు సంబంధించిన ఒరిజినల్ స్థలము దస్తావేజు డాక్యుమెంట్ పోయినది. దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1992. సర్వే నెం. 463/3లో 125 గజాల స్థలము కలదు. జిరాక్స్ నిమిత్తము ఇంటి నుండి నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ పై వెళ్లుచుండగా మార్గ మధ్య లో దస్తావేజు డాక్యుమెంట్ జారి పోయినది. సదరు ఒరిజినల్ దస్తావేజు స్థలం డాక్యుమెంట్ దొరికిన వారు సెల్ నెం. 70137 30555 కు ఫోన్ చేసి అందజేయగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : TENALI
E.P.No. 24 / 2023 in
DISPUTE No. 30/2016

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd.,
Station Road, Tenali ...Decree Holder
and
Mr. G. Venkateswara Rao and Others
..... JDr's
DEFENDANT -4
Mr. Kodapalli Srinivasa Rao
S/o Krishna Murthy, MPHA (M), Emp. No.0500656, Primary Health Centre, Mustabada, Gannavaram Mdl, Krishna Dist.

That the Decree Holder filed E.P. against Jdr - 4 evading to receive the summons from the court. As such you are here by directed appear before the court on 06 - 12 - 2024 at 10.30 a.m. either personally of through an advocate and file your defence / objections If any. Failing which the matter will be determined in your absence.

(By order Court)
Hearing Date: 06-12-2024.
BMSD PRASAD
ADVOCATE, TENALI

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION), AVANIGADDA
O.S. NO. 188/2022

Between :
Ekkurthi Seshagiri Rao .... Plaintiff
Vs
Saikam Dharma Pavan .... Defendant
To,
Saikam Dharma Pavan S/o Ramanjaneyulu, Hindu, aged about 35 years, Properties, R/o D.No. 1-512, Near Khadi Bhavan, Avanigadda Village & Mandal, Krishna Dist.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం ది. 27-11-2024 నాడు వాయిదా అయివున్నది. సదరు వాయిదారోజున పై కోర్టు నందు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా హాజరయి మీకు గల ఆక్షేపనలు తెలియపరచు కోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 27-11-2024
అవనిగడ్డ,
ది. 8-11-2024

ఇట్లు
సనకా రఘురామప్రసాద్, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ నెం. **99499 88835**

IN THE COURT OF THE 9th ADDL. DISTRICT JUDGE KRISHNA AT MACHILIPATNAM
G.W.O.P.No. 71/2024
(in the matter of the appointment of the Guardian of the person of the minor son namely Dasari Keith Abishai, born on 03.12.2018)

Between:
Dasari V.V.R. Sanjeev
S/o. Dasari Daniel Vinod Kumar
R/o. 11 Galef Avenue, TRUGANINA VIC 3029 Melbourne, Australia, Represented by his father and General Power of Attorney Holder, Dasari Daniel Vinod Kumar,
S/o. Matin, R/o. Door No. 12-13-18/B, Kuglar Hospital Road, Kuglar Hospital quarters, Kothapet, Guntur. ... Petitioner
AND
Beulah Madhuri Rudrapathi, W/o. Dasari V.V.R. Sanjeev, R/o. MIG-173, APHB Colony, Machilipatnam ...... Respondent

Whereas it is submitted that the above O.P. stands posted to 03-12-2024 at 10.30 a.m. before the aforesaid court and to appear either in person or through an Advocate in the aforesaid case to raise objections if any in respect of the appointment of a guardian to declare that the Petitioner/father of the person of the minor son namely, Dasari Keith Abishai, by granting permanent custody to the Petitioner.

MACHILIPATNAM
Dt.14-11-2024 **J.M.Prasad (J.P.)**
Advocate for Petitioner.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
DISPUTE No. 82 of 2023

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd.,
Station Road, Tenali ..... Disputant
and
Mr. J Subba Rao and Others ...Opponents
OPPONENT-1
Mr. Jonnadula Subba Rao,
S/o Venkata Siva Rama Rao,
Senior Assistant, Loco Pilot, Staff N.2441GI32436, O/o The CCC/TRSO/CC_LOBBY, PF.No. 6 & 7, S.C.Railway, Vijayawada-1. Krishna Dist,
OPPONENT - 4
Mr Kancherla Nehru, S/o K.V.Ramaiah, Sr. Asst., Loco Pilot, Staff No. 2441GI32810, O/o The CCC/TRSO/CC LOBBY, PF.No. 6 & 7, S.C.Railway, Vijayawada-1. Krishna Dist,

Whereas the above named Disputant filed the above Dispute against you for recovery of a sum of Rs.3,32,241.00 for notice of you that you are hereby required to appear before the Deputy Registrar of Chits, Guntur on 26-11-2024 at 10.00 a.m. either personally of through an advocate and for your defence / objections. If you fail to attend the office of the Deputy Registrar of Chits on that day the matter will be heard and decided exparty basis on the material available.

(By order of the Deputy Registrar of Chits)
B.M.S.D.PRASAD
ADVOCATE, TENALI

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
A.S. No. 96/2023

Between:
The Branch Manager, M/s. Shriram Chits (India) Ltd., (formerly known as M/s. Shriram Chits Pvt. Ltd., merged in Shriram Chits (Karnataka) Private Limited and subsequently its name was changed as Shriram Chits (India Ltd.,)
...Appellant
AND
Pinninti Govindu and Others
...Respondents
R-2: Pinninti Kamala Kumari, W/o. Srinivasa Rao, Hindu, aged 40 years, residing at Opposite to Door No. 33-5-43, Seetharampuram, Opposite to Mysore Cafe, Near Labour Office, Eluru Road, Vijayawada.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-11-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **కె.ఎస్.లక్ష్మీనారాయణ**
14-11-24 అడ్వకేట్, రాజమండ్రి

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION), AVANIGADDA
E.P. 1/2024 IN O.S. 64/2017

Between :
Repalle Madhusudhana Rao
... D.Hr. / Plaintiff
Vs
Mamidala Subrahmanyam (died)
& 3 others .... J.Dr.s/ Defendants
To,
R3: Mamidala Swarupa, W/o Gopi Krishna, D/o (Late) subrahmanyam, Hindu, aged about 33 years, House Wife.
R4: Mamidala Raja S/o Late Subrahmanyam, Hindu, aged about 32 years, Properties R/o D.No. 4-218, Avanigadda Village & Mandal, Krishna District.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంట్స్ అయిన R3 and R4 కు Under Order 21 Rule 54 నోటీసు నిమిత్తం ది. 03-12-2024 నాడు వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, లేదా మీ ప్లీడరు ద్వారా గానీ పై తేదీన ఉదయం 10-30 గం.లకు హాజరయి మీకు గల ఆక్షేపణలు శ్రీ కోర్టువారికి తెలియపర్చ గలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 03-12-2024
అవనిగడ్డ,
ది. 8-11-2024

ఇట్లు
వికుర్తి రామకృష్ణ,
అడ్వకేట్, అవనిగడ్డ,
సెల్ : **99596 94999**

ప్రకటన
ఖమ్మం జిల్లా, సత్తుపల్లి VI A.D.J. గారి కోర్టు నందు
దావా D.O.P. 8/2024

మధ్య
గొల్లమందల లక్ష్మయ్య .... పిటిషనర్
v/s
1. గొల్లమందల కల్పన
2. చిదర్ల రవి కుమార్ .... రెస్పాండెంట్లు

To
గొల్లమందల కల్పన భర్త: లక్ష్మయ్య వయసు 40 సం॥లు, గృహిణి, రాజీవ్ నగర్ తిరువూరు గ్రామము, తిరువూరు మండలం ఎన్.టి.ఆర్.జిల్లా.

ఇందుమూలముగా పైన తెలిపిన మీకు తెలియ జేయునది ఏమనగామీ మీద పిటిషనరు సత్తుపల్లి VI A.D.J. Courtలో విడాకుల నిమిత్తం దావా వేసినారు. సదరు దావాలో మీకు సమన్లు పంపినారు. మీకు కోర్టు సమన్లు పంపిన తీసుకొనలేదు. కావున కోర్టు వారి ఉత్తర్వులతో ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ...

ది. 26-11-2024 న పై నెంబరు గల దావాలో మీరు కోర్టును హాజరు నిమిత్తం కలదు. కావున ఆ రోజు 26/11/2024 ఉదయం గం. 10.30 ని. పైన తెలిపిన కోర్టు నందు హాజరు కాగలరు. కాని యెడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వగలరు.

కోర్టు వారి ఉత్తర్వులతో
Date of Pulication
వాయిదా 26/11/2024.

ఇట్లు,
సుంకర లక్ష్మణరావు,
జూపూడి కిరణ్ రంజని,
అడ్వకేట్, సత్తుపల్లి.

లక్ష్యాలకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పురోగతి సాధించేందుకు ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలు నిర్దేశించిందని, ఈ అంశం కింద చేపట్టిన పనుల పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ మీకోసం మీటింగ్ హాలులో జిల్లాలో 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలు, సాధించిన ప్రగతి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, జిల్లాలో రైతు సేవ కేంద్రాల్లో 302 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దుల్లో పర్యాటక కేంద్రాల సైన్ బోర్డులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించుటకు పారిశ్రామిక వేత్తలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నూతన క్లస్టర్లు గుర్తించడం చేయాల న్నారు .జిల్లాలో పశు గణన సర్వే కొనసాగుతోందన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డుల జారీ లక్ష్యాలు సాధించాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటల విస్తీర్ణం, సూక్ష్మ సేద్య విస్తీర్ణం పెంపునకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. జిల్లాలో సంక్షేమ వసతి గహాలకు అవసరమైన మరమ్మతు పనులు చేపట్టడం టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి పనులు చేపట్టాలని, డిసెంబర్ 15 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్వో కె చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కన్నమ నాయుడు, పరిశ్రమల శాఖ జిఎం వెంకట్రావు, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, జిల్లా టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కొలవెన్నులో రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెనమలూరు నియోజకవర్గ శాసన సభ్యులు బోడే ప్రసాద్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం మిల్లుకు తోలిన 48 గంటల్లో రైతులకు అమౌంట్ వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కంకిపాడు మండల ఎంపిపి నెరుసు రాజ్యలక్ష్మి, టిడిపి జనసేన సమన్వయ కర్త ముప్పా రాజా, కంకిపాడు మండల పార్టీ అధ్యక్షులు సూదిమళ్ళ రవీంద్ర,కంకిపాడు మండల తాసిల్దార్ భవనారాయణ పాల్గొన్నారు.

సమయానికి బస్సులు రాక ఇబ్బందులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు టు విజయవాడ ఆర్టీసీ బస్సులు సకాలంలో రాక ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజులుగా గుడ్లవల్లేరు నుండి అడ్డాడ, పామర్రు మీదుగా విజయవాడ వెళ్లే గవర్నర్ పేట డిపో బస్సులు వారానికి రెండు రోజులు రిపేరు వచ్చి మార్గమధ్యంలో ఆగిపోవడమే కాక సకాలంలో బస్సు సర్వీస్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రయాణికులు తెలిపారు. ఉదయం 8:40 నిమిషాలకు గుడ్లవల్లేరు నుండి విజయవాడ వెళ్లే సర్వీస్ బస్సులో వివిధ గ్రామాల నుండి మండల కేంద్రమైన గుడ్లవల్లేరు వచ్చి ఈ బస్సు ద్వారా విజయవాడలోని ఉద్యోగాలు, ఆసుపత్రులకు, వివిధ పనులపై నిత్యం ప్రయాణిస్తారు.

23న ఎన్‌టిఆర్ స్టేడియం కమిటీ ఎన్నికలు : ఆర్‌డిఒ



ప్రజాశక్తి - గుడివాడ : ఈ నెల 23న ఎన్‌టిఆర్ స్టేడియం ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు గుడివాడ ఆర్‌డివో జి.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం స్థానిక ఆర్‌డివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న ఎన్‌టిఆర్ స్టేడియంలోని ఒక వైస్ చైర్మన్, ఒక జాయింట్ సెక్రటరీ, 12 ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల పోస్టులకు ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. 22వ తేదీన పోటీ చేసేవారు నామినేషన్ పత్రాలు తీసుకుని 23వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 3గంటల నుండి 4.గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 4.15 నుండి ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తామన్నారు.

గంగులవారిపాలెంలో 'స్వచ్ఛ సుందర చల్లపల్లి'



రహదారిని బాగు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం మహోన్నతం అని సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి అన్నారు. మండల పరిధిలోని చల్లపల్లి పంచాయతీ శివారు గంగులవారిపాలెంలో గురువారం స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం జరిగినది. స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్లు డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ టీ.పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యకర్తలతో పాటు గంగులవారిపాలెం కాలనీ మహిళలు, యువకులు, పిల్లలు, వృద్ధులు ప్రతిఒక్కరూ కదిలివచ్చి తమ ప్రధాన రహదారి బాగు చేసుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా కంప, పొదలు, పిచ్చి మొక్కలు, చెత్త తొలగించారు.



కొనసాగుతున్న నిరాహారదీక్షలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మెయిన్ కాలవ పరిధిలో దాల్వావరి సాగుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని రైతుసంఘం, అఖిల పక్షం ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న నిరాహారదీక్షలు గురువారంతో ఆరో రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో లంకదాసుల అజయ్ ఘోష్, పత్తికొండ గుండా బత్తుల కష్ణ గౌరిశెట్టి గంగా వరప్రసాద్ వంగల రాజా కొల్లూరు శ్యామలరావు, పిన్నింటి బోస్, ఎడ్లపల్లి పెద్దిరాజులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం : అభివద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఎంపీపీ అనగాని రవి అన్నారు. మండల ప్రజా పరిషత్ గన్నవరం కార్యాలయంలో మండల, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2025 -26కి సంబంధించి శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. అనగాని రవి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ లను అభివృద్ధి ద్వారానే చూపించాలన్నారు. మండల పరిషత్ అభివద్ధి అధికారి టి స్వర్ణలత , పిఓపిఆర్డి టి.భారతి, జిల్లా పరి షత్ కోఆప్షన్ సభ్యులు గౌసాని, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వెలుగు శాఖ వివోలు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వికసిత్ భారత నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర" అనే నినాదంతో ఈ ఏడాది సహకార వారోత్సవాలు జరుగనున్నాయని జిల్లా సహకార శాఖ అధికారి కె.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.నవంబర్ 14 నుండి 21 వరకు వరకు జరిగే సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా సహకార శాఖ కార్యాలయం వద్ద సహకార పతాక వందనం, సహకార ప్రతిజ్ఞ, సహకార గీతం, సహకార గేయం, సహకార నినాదాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార శాఖ అధికారి మాట్లాడుతూ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సహకార ఉద్యమానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా సహకార ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించు కార్యాచరణ నిమిత్తం ప్రతి సంవత్సరము సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుండి 21 వరకు సహకార వారోత్సవాలు జరుపుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార విద్యాధికారి రంగరాజన్ , విభాగ సహకార అధికారి వి.వి.ఫణి కుమార్ మరియు విభాగ సహకార అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి చల్లపల్లి :** సహకార సంఘాలు గ్రామాలకు పట్టుకొమ్మలని వక్కలగడ్డ పిఎసిఎస్ పర్సన్ ఇంచార్జ్ కొల్లూరి వినయ్ కుమార్ అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా చల్లపల్లి మండల పరిధిలోని వక్కలగడ్డ సొసైటీలో సహకార వారోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో సహకార జెండా ఆవిష్కరించి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీఈవో పుట్టి వెంకటేష్ బాబు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘటన స్థలం పరిశీలిస్తున్న ఎస్‌పి

రోడ్డుప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



మృతుడు రామకోటేశ్వరరావు (ఫైల్


ప్రజాశక్తి-ఉయ్యూరు : విధినిర్వహణ పూర్తిచేసుకుని మోటార్‌పై వస్తూ కొద్దిసేపటిలో నివాసానాకి చేరుకుంటామనుకుంటున్న భార్యభర్తలను గుర్తు తెలియని కారు ఢీకొన్న ప్రమాదంలో భర్త అక్కడికక్కడే మృతి చెందగా భార్య గాయపడిన సంఘటన బుధవారం రాత్రి విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై ఆకునూరు ఫ్లైఓవర్‌పై చోటుచేసుకుంది. ఉయ్యూరు రూరల్ ఎస్సై కె. సురేశ్ వివరాల ప్రకారం పమిడిముక్కల మండల పోలీస్‌స్టేషన్లో మత్తే రామకోటేశ్వరరావు(37) కోర్టు కానిస్టేబుల్, గొడవర్రు డిస్టలరీ వద్ద ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అతని భార్య దుర్గాభవాని కలసి బుధవారం రాత్రి మోటార్సైకిల్పై కంకిపాడు నుండి గుడ్లవల్లేరు మండలం డోకిపర్రులో నివాసానికి వస్తున్నారు. వీరి మోటార్ సైకిల్ ఆకునూరు ఫ్లైవోవర్మీదకు రాగా వెనుక నుండి వస్తున్న కారు ఢీకొని రామకోటేశ్వరరావు అక్కడికక్కడే మతిచెందగా దుర్గాభవాని గాయపడింది. ప్రమాద సమాచారం తెలిసిన జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు పోలీసు అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదానికి గురైన వాహనాన్ని పరిశీలించారు. గాయపడిన దుర్గాభవానీని చికిత్స నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమత్తం మార్చురికి తరలించి కేసు నమోదుచేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వీరికి పాప, బాబు ఉన్నారు.

ఏడుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి- పెడన : మండల పరిధిలోని నడుపూరు శివారు మెరికేపాలెం కాలవగట్లపై పేకాట ఆడుతున్న ఏడుగురుని బుధవారం అర్ధరాత్రి పెడన పోలీసులు శిబిరంపై దాడి చేశారు. సిఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ఒక కారు, నాలుగు ద్విచక్ర వాహనాలు, 6 సెల్ ఫోన్లు లభ్యమయ్యాయి అంతేకాకుండా రూ.68,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

సిపిఎం అభిమాని మృతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని వెన్నూతలకు చెందిన సిపిఎం సానుభూతి పరురాలు తిరువీదుల దయావతి (60) గుండెపోటుతో గురువారం మృతిచెందారు. దయావతి మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టివి లక్ష్మీ స్వామి, గ్రామ పార్టీ నాయకులు డొంకాడ శ్రీనివాసరావు, శ్రీకాకోళపు వెంకటేశ్వరరావు, బాస్కరరావు, సలీం, వెన్నూతల సర్పంచ్ టివి రామ్మోహనరావు, టిడీపి నాయకులు బొకినాల నాగేశ్వరరావు నివాళులర్పించారు. దయావతి భర్త తిరువీదుల చింతయ్య, కుమారుడు నాగరాజు కుటుంబం కొన్ని దశాబ్దాలుగా సిపిఎం అభిమానులుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు.



నివాళులర్పిస్తున్న వై.నరసింహారావు తదితరులు

విఒఎలను విధుల్లోకి తీసుకోవాలి : కమల



ప్రజాశక్తి-ఎ.కొండూరు: తొలగించిన విఒఎలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వచ్చిన హైకోర్టు తీర్పును అమలు చేయాలని విఒఎ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎ.కమల డిమాండ్ చేశారు. ఈనెల 20 తేదీన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. హెచ్చరించారు. గురువారం ఎ.కొండూరులోని సిఐటియు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లుగా జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న వారిలో సుమారు 150 మందిని అక్రమంగా తొలగించారన్నారు. ఎలాంటి నోటీస్ లేకుండా గ్రామ సంఘాల సభ్యులకు, ఈసీ మెంబర్స్‌కు తెలియకుండా వారిని తొలగించడం దుర్మార్గమన్నారు. జిల్లా డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టీ పట్టనట్లు ఉండటం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా హైకోర్టు ఆర్డర్ ప్రకారం తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఆళ్ల ఉమాదేవి, నాయకురాలు టి విజయలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏరోస్పేస్‌ను సందర్శించిన ఎంపి


ప్రజాశక్తి-విజయవాడ: స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ స్టడీ టూర్ లో భాగంగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ తిరువనంతపురంలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ను గురువారం సందర్శించారు. అనంతరం



స్టాండింగ్ కమిటీ ఆన్ డిఫెన్స్ ఛైర్మన్ రాధ మోహన్ సింగ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. రక్షణ రంగంలో అభివద్ధి కోసం బ్రహ్మోస్ వంటి సంస్థలను మరింతగా ప్రోత్సహించడంతో పాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అభివద్ధి చేయడం దేశ భద్రతకు ఎంతో అవసరమని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు.

సుభాని బిర్యానీ హోటల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: నగరంలోని ఆటోనగర్‌లో గుంటూరు సుభాని బిర్యాని హోటల్‌ను గురువారం శాసన సభ్యులు గద్దె రామమోహన్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ అనురాధ ప్రారంభించారు.



ఈ సందర్భంగా హోటల్ అధినేత దోనెపూడి నాగ దీష్ మాట్లడుతూ విజయవాడ నగర వాసులకు బిర్యాని రుచులను అందించాలనే ఉద్దేశంతో ఆటోనగర్‌లో హోటల్ ప్రారంభించినట్లు తెలిపారు. మటన్ బిర్యానీ, చికెన్ బిర్యానీ, కిచిడి, పాయా, మటన్ కబాబ్ పూర్తి స్వచ్ఛమైన నెయ్యితో వంటకాలను తయారు చేస్తామని తెలిపారు. సుమారు 16 సంవత్సరాల అనుభవం గల చెఫ్‌లతో బిర్యానీ వంటకాలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చెఫ్ ఇస్మాయిల్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం కూనపరాజుపర్వ గ్రామాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల టిడిపి అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి బాధితులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిపై బల్లకట్టు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: కృష్ణానదిపై ప్రయాణికులకు వాహనదారులకు



సేవలు అందించడానికి, రాకపోకలకు రామన్నపేట వద్ద బల్లకట్టు గురువారం ప్రారంభమైంది. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని నిర్వాహకులు బల్లకట్టు గురువారం ప్రారంభించారు. రామన్నపేట నుంచి పుట్లగూడెం నుండి గుంటూరు జిల్లా వెళ్లే వాహనదారులు ప్రయాణికులు బల్లకట్టు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

బాలలకు ఆటల పోటీలు



మైలవరంలో...

ప్రజాశక్తి-మైలవరం: నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పలు పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. **ఇబ్రహీంపట్నం:** విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్ ఆధ్వర్యంలో కొండపల్లి డివిజన్ పరిధిలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బేబీ జూనియర్స్, సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో 12 రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండపల్లి డివిజన్ ప్రెసిడెంట్ దేవినేని జోనీ కుమారి అధ్యక్షత వహించగా ఛైర్మన్‌గా పి.కె.సాంబశివరావు, ఎం ఏషియా బాబు, కె. మల్లికార్జున రావు, ఎస్. కె .సర్దార్, ట్రెజరర్ శ్రీకంఠం ప్రసాద్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.పుష్పలత, అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ప్రెసిడెంట్ తాళ్లూరి శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్.ఈశ్వరరావు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో



ఇబ్రహీంపట్నంలో...

ప్రధానోపాధ్యాయులు పద్మలత, ఎస్‌ఎంసి ఛైర్పర్సన్ బాజీబీ వేడుకలు ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరింపజేశారు. పాటలతో పాటు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు. **విజయవాడ:** బాలల దినోత్సవం సందర్భంగా బందరు రోడ్డులోని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంకులో పిల్లల కోసం చాక్లెట్లు, నోటుపుస్తకాలు సిబ్బందికి అందజేశారు. **వత్సవాయి:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. **విస్సన్నపేట:** శ్రీ సిద్ధార్థ పాఠశాలలో చిన్నారులకు ఆటా పాటా మాటా పోటీలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మేడ శ్రీహర్ష, పాఠశాల ఛైర్మన్ మేడా మోహనరావు, ప్రధానోపాధ్యాయులు వంగల రమణకుమార్ నేతృత్వంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. **తిరువూరు:** ఒత్తిడి లేకుండా ఇష్టంతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని మండల విద్యాశాఖాధికారి చదల రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం జరిగిన బాలల దినోత్సవం వేడుకలలో అయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పలు అంశాలపై పోటీలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.హరికృష్ణ, ఉపాధ్యాయులు సుజాతకుమారి, డి.పద్మలత, లక్ష్మీ, శ్యామల, ఆరోగ్య సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు. నాగార్జున ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ కె.నరసింహారావు పాల్గొన్నారు. శ్రీనిధి టెక్నో స్కూల్లో కరస్పాండెంట్ ఎం.కిషోర్‌బాబు విజేతలకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రిన్సి పల్ ఆర్. వెంకటనారాయణ పాల్గొన్నారు. **భవానీపురం:** భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులతో కలిసి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతిన వెంకట మహేష్ కేక్ కట్ చేశారు. చిన్నారులు చాచా నెహ్రూ వస్త్ర ధారణతో పాటు వివిధ రూపాల వస్త్రధారణలో అలరించారు. విద్యార్థులకు ఎంతో ఓర్పు నేర్పుతో సేవలు అందిస్తున్న స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ప్రిన్సిపాల్ జె.సునీతతో పాటు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ వైస్ ప్రిన్సిపాల్ జె. ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. **గంపలగూడెం:** నెహ్రూ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు లింగాల గ్రామ ఉపసర్పంచ్ బజ్జూరి తిరుపతిరావు తెలిపారు. స్థానిక ఎంపీయుపి పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ క్రీడల్లో విజేతలైన వారికి ప్రోత్సాహకాలను అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వణుకూరు అప్పిరెడ్డి, భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



వన్‌టౌన్‌లో...

అరండల్‌పేటలో స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు అడ్డగింత

సిపిఎం ఆందోళనతో వెనుదిరిగిన అధికారులు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలోని అరండల్‌పేటలో స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని సిపిఎం నేతలు, కార్యకర్తలు గురువారం అడ్డుకున్నారు. దీంతో తాత్కాలికంగా మీటర్ల బిగింపును విద్యుత్ అధికారులు నిలిపివేశారు. వినియోగదారులకు ముందస్తు సమాచారం కూడా ఇవ్వకుండా విద్యుత్ అధికారుల పర్యవేక్షణలో అదానీ కంపెనీ సిబ్బంది ప్రీపెయిడ్ స్మార్ట్‌మీటర్లు బిగించడాన్ని స్థానికులు సిపిఎం నేతల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న సిపిఎం నాయకులు మీటర్ల బిగింపును అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు మాట్లాడుతూ ప్రజలకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్లు, భారమైన ట్రూఅప్ ఛార్జీలకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన సాగిస్తుందన్నారు. ప్రజా నిరసనను గుర్తించి స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను ఆపకపోతే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన నేతలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించారన్నారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని చంద్రబాబు, లోకేష్ ఆనాడు పిలుపునిచ్చారని, నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి మీటర్లు బిగించడం గర్హనీయమన్నారు. ఒక్కో స్మార్ట్



స్మార్ట్‌మీటర్ల సిబ్బందితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

మీటర్ రూ.13 వేల నుండి 30 వేల రూపాయల వరకు వినియోగదారుల వద్ద నుండి 96 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వసూలు చేస్తారన్నారు. మీటర్ ఖర్చు మొత్తం ప్రజలపైనే పడుతుందన్నారు. సాయంత్రం ఆరు గంటల నుండి విద్యుత్ ఎక్కువగా వినియోగించుకున్న సమయంలో విద్యుత్‌కు అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునారాలోచన చేసి స్మార్ట్ మీటర్ల బిగింపు చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె దుర్గారావు, నాయకులు వెలగా శ్రీనివాస్, ఎస్.కె పీరుసాహెబ్, పి.కృష్ణమూర్తి, ఎస్‌కె ఆశ తదితరులు పాల్గొన్నారు.

బాలల జీవనశైలిపై సోషల్ మీడియా ప్రభావం



విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా పడమటలోని శ్రీ కొమ్మా సీతారామయ్య జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, విజయవాడ రురల్ గొల్లపూడిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు 'బాలలపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్లు నజ్మా హెబ్ తుల్లా, కె.ప్రియాంక మాట్లాడుతూ సోషల్ మీడియా పిల్లల జీవనశైలిపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుందన్నారు. పిల్లల బాల్యం, చదువుపై ఇది ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా వారి మానసిక పరిస్థితిని దెబ్బతిస్తోందన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 వ తేదీ వరకు ఉపన్యాసం, చిత్రలేఖనం, వ్యాసరచన, పాటలు, నాటిక ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు కె.మురళీకృష్ణారెడ్డి, కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఉషారాణి, సబీనా, లక్ష్మణబాబు, కె విశాలాక్ష్మి, ఉజాయిర్ అహ్మద్ పాల్గొన్నారు.

నరసాయమ్మకు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ అంత్యక్రియలు గురువారం కృష్ణలంకలోని స్వర్గపురిలో నిర్వహించారు. పాల ఫ్యాక్టరీ సమీపంలోని నరసాయమ్మ స్వగహం వద్ద అంతిమయాత్రకు ముందు పలువురు ప్రముఖులు ఆమెకు అంజలి ఘటించారు. కృష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ వంజరపు సూర్యారావు, నగరాల సంఘం నాయకులు నల్లాన సూర్యారావు, ఎన్వి రావు, తదితరులు నరసాయమ్మకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. అంతిమయాత్రలో ఆమె కుమారులు దుర్గాప్రసాద్ స్వామీజీ, రాంపిళ్ల జయప్రకాష్, గౌరీ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. తో పాటుగా పెద్ద సంఖ్యలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. నరసాయమ్మ అంత్యక్రియలు కృష్ణలంకలోని స్వర్గపురిలో జరిగాయి. నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటని హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజీ సంతాపం తెలిపారు.



ప్రజలపై భారాలు వేయడం దుర్మార్గం

- 'ప్రజాపోరు' ధర్నాల్లో సిపిఎం నేతలు
- కృష్ణాజిల్లాలో విజయవంతం
- అధికారులకు వినతిపత్రాలు అందజేత



గన్నవరం మండలంలో వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు వేయటం దుర్మార్గపు చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా గురువారం సిపిఎం ఉంగుటూరు మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ధరల పెరుగుదలకు అనుగుణంగా ప్రజలకు ఉపాధి మాత్రం అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు. అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు ప్రజలపై వేయబోమని పలు రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీల పేరుతో భారాలు మోపేందుకు సిద్ధమైందని దుయ్యబట్టారు. మండలంలో వరదలవల్ల నీట మునిగిన ఇళ్ళ బాధితులకు నేటికీ పరిహారం అందని కుటుంబాలు ఉన్నాయని గుర్తించి నమోదు చేసిన వెల్దిపాడు, లంకపల్లి, ముక్కపాడు తదితర గ్రామాల బాధితులకు తక్షమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ జాలాది విమలా కుమారికి అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, టివి లక్ష్మణస్వామి, అజ్మీరా వెంకటేశ్వరరావు, కడవకొల్లు రామరాజు, పల్లి రాజారావు, శనగల జితేంద్ర రెడ్డి, సలీం, సాంభశివరావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరు తహసీల్దార్ శ్రీను నాయక్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలబత్తిన మోహన్ రావు, కొప్పనాతి తాతయ్య, మెండు బాలకష్ణ, లింగం వేణు, చాటగడ్డ దేవేనమ్మ, కైలా యేసు పాదం తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ కుసుమకుమారికి వినతిపత్రం అందించారు. దీనిని సవరించాలని వినతిలో పేర్కొన్నారు. కె కొండలు బాబు, జుజ్జువరపు యోసేపు, డేవిడ్ రాజు, పి మరియమ్మ తదితరులు తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు మండల సిపిఎం ఆధ్వర్యంలో తసీల్దార్ లోకి రాజుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మండల బాధ్యులు బివి శ్రీనివాసరావు, సానుభూతి పరులు ఎమ్. ఏసురత్నం, బి.కుమార్ తదితరులు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం నాయకులు ఎం పోలినాయుడు, మండల కార్యదర్శి బండి ఆదిశేషు, సిఐటియూ కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, మరీదు సురేష్ బాబు, నాగేశ్వరావు కొమ్ము జయ పాల్గొన్నారు. అనంతరం తాహసిల్దార్ మెడపాటి శ్రీవిద్యకు వినతిపత్రం అందించారు. **ప్రజాశక్తి-హనమాన్జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం, సిఐటియు నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు, సిపిఎం నాయకులు తోట సాంబశివరావు, సిఐటియు నాయకులు కిరణ్, సిపిఎం నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి(మొవ్వ) :** మొవ్వ తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం సిపిఎం నేతలు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కె. మస్తాన్ కు సమర్పించారు. మొవ్వ సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు, మండల కమిటీ సభ్యులు, కొడాలి కరుణాకర్ రావు,బొల్లా సుబ్రహ్మణ్యేశ్వరరావ్,కాకి రాజశేఖర్ చేబ్రోలు బసవపూర్ణ సీనియర్ నాయకులు మద్దుల బసవరావు, సభ్యులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, టి లాజర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, లంకపల్లి సత్యనారాయణ, బండారు కోటేశ్వరరావు, బళ్లా వెంకటేశ్వరరావు, కుంపటి బాబురావు, పార్టీ సభ్యులు దేవు నాగేశ్వరరావు, నంద్యాల ప్రభు, నంద్యాల ప్రభు కలపాల దానయ్య, గోళ్ళ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ శ్రీలతకు అందించారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాల మోపే ప్రభుత్వ విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ప్రజాపోరులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వి శివశంకర్, సిహెచ్ శ్రీహరి, వి జాన్ మోజెస్, జె రవి, వి మరియదాసు, ఎం చంటిబాబు, వి సునీత, పి దుర్గా ప్రసాద్, నాయకులు టి దివ్య, సిహెచ్ వి రెడ్డయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం:** గన్నవరంలో మండల తాహశీల్దార్‌కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు బడుగు మర్యాద కైలే, ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, పటాన్ సర్దార్, ఉదయ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఉయ్యూరు :** ఉయ్యూరు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మదగాని వీరయ్య బి కీర్తి సిపిఎం నాయకులు ఏ తిరుపతిరావు అన్నే సుబ్బారావు రత్నం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దారి కాగిత పూర్ణచంద్రరావు వినతిపత్రం అందించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ధనశ్రీ, మాజేటి శివ శ్రీనివాసరావు, లంకదాసుల అజయ్ ఘోస్, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, వంగల రాజు, నాగిశెట్టి కష్ణ పాల్గొన్నారు **ప్రజాశక్తి-ఘంటసాల :** ఘంటసాల మండల డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గకు సిపిఎం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాల మోపే ప్రభుత్వ విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ కార్యదర్శి బూరా సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాయం వద్ద గురువారం ప్రజా పోరులో భాగంగా ధర్నా నిర్వహించారు. మండల కమిటీ సభ్యులు సి హెచ్ జయరావు, ధనుంజయరావు, యూనస్, నాగయ్య,ఈడే రామారావు, టి యువకిషోర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ ఎం మధుసూదనరావు కు వినతిపత్రం అందజేసారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యంకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సి రెడ్డి, ఐద్వా కార్యదర్శి పి. రజిని, జిఎన్ఎస్ కుమారి, వి సుధాకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ఆర్ కొండ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ .సమరం, సమీర్, సురేంద్ర, సుబ్బారావు, బోసు, కోరుముల్లి వెంకటేశ్వరరావు, టి.అప్పలనాయుడు, పి.అనిత, యేషయ్య తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** పెనమలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు, ఎస్‌కె మస్తాన్ వలీ, ఎస్‌కె కాశీం, లక్ష్మీనారాయణ, ఎస్‌కె బాబు, మహిళా నాయకురాళ్ళ రమణమ్మ, పి. కనకదుర్గ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు :** పామర్రు డిప్యూటీ తహసీల్దార్ కు సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఓ గంగాధర్ ప్రసాద్, వేము పెదబాబు, ఇంటి రాజు, చాట్ల రాంబాబు, బుద్దుల మురళీ, ముళ్లపూడి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో...



బందరులో...



కంకిపాడులో...



ఉయ్యూరులో..

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటిమిల్లులో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బంటుమిల్లి మండల విద్యాశాఖ అధికారి బాలా త్రిపుర సుందరి, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గణేష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ డైరెక్టర్ సాబుజాన్, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బాలోత్సవం వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ చిరంజీవిచౌదరి, శేఖర్ సింగ్, మచిలీపట్నం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి బి త్రిపుర సుందరీదేవి, బంటుమిల్లి మండలం విద్యాశాఖ అధికారి సునీత, జిల్లా అటవీశాఖ అధికారి డి ఆంజనేయులు, ఆంధ్ర నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై పావని పాల్గొన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



కొమ్మారెడ్డి పాఠశాలలో..



సెయింట్ జాన్స్ పాఠశాలలో..

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : కూటమి ప్రభుత్వ పాలనపై మాట్లాడే నైతిక అర్హత అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు, వైసీపీ నాయకులకు లేదని ఎన్నారై టిడిపి నాయకులు బో బ్బా గోవర్ధన్ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బుధవారం అవనిగడ్డలో జరిగిన వైసిపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నేతత్వంలోని ఎన్డీఏ కోటమి ప్రభుత్వ పాలన గురించి చేసిన వ్యాఖ్యలకు గోవర్ధన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిశ్ర మల స్థాపనకు కృషి చేస్తున్నారని, అమరావతి, పోలవరం నిర్మాణం ప్రారంభమ య్యాయని గోవర్ధన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల్లో సిసి రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతుం దన్నారు.కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. చంద్రబాబు ఫ్లెక్సీలు తగలబెట్టిన వ్యక్తిని వెనకేసుకు రావడం తగదన్నారు.



గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి : ఎంపిపి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని మండల పరిషత్ అధ్యక్షులు గద్దె పుష్పరాణి పేర్కొన్నారు. గుడివాడ మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సమావేశపు మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల వారీగా అధికారులతో రివ్యూ నిర్వహించి మండలం స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఇప్పటికే అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికై తీసుకోవల సిన చర్యలపై సమీక్షించారు. జెడ్‌పిటిసి సభ్యులు గోళ్ళ రామకష్ణ, ఎంపీడీవో బివై విష్ణు ప్రసాద్, మండలంలోని ఎంపీటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గద్దె పుష్పరాణి

22 నుండి ఫల, పుష్ప ప్రదర్శన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి నగర ప్రజలకు మొక్కలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ నెల 22 నుండి 25 వరకు నగరంలో ఫల, పుష్ప ప్రదర్శన నిర్వహించనున్నట్లు రోజ్ సొసైటీ అధ్యక్షురాలు ఎస్.ఉషారాణి, కార్యదర్శి జి.లక్ష్మి తెలిపారు.నగరంలోని రోజ్ సొసైటీ కార్యాలయంలో ప్రదర్శనకి సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో దేశంలోని వివిధ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో పుష్ప ప్రదర్శన నిర్వాహకులు స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని తెలిపారు.చమంతులు, వివిధ రకాలైన గులాబీలు,మందార, నారింజ, జామ,మామిడి, వంటి ఫల, పుష్ప మొక్కలు ప్రదర్శనలో ఉంటాయని తెలిపారు. పర్యావరణంపై పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇంఛార్జి ఏ.రత్న లక్ష్మి పలువురు సభ్యులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ సమస్యలపై ఎంపిడిఓకు వినతి

ప్రజాశక్తి-విస్సన్నపేట: విస్సన్నపేట యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం విసన్నపేట ఎంపిడిఓ చినరాట్నాలును కలిసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను మంజూరు చేయించేలా చూడాలని, ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎంఈఓ-1 కార్యాలయంలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి సూర్యనారాయణ, జిల్లా కౌన్సిలర్ పి.రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ చంటిబాబు, ఎ.మురళి, గౌరవాధ్యక్షులు బి వి రామారావు, రాజశేఖర్, వి.వెంకటేశ్వరరావు సిహెచ్ లక్ష్మయ్య డి.వెంకట్రామయ్య పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు మైలవరం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు కె.కనకదుర్గ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13వ తేదీన విజయవాడలో జరిగిన ఉమ్మడి కష్ణాజిల్లా అండర్ 19 పెన్సింగ్ పోటీలలో తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి సిద్దు, కే ఇబ్రహీం ఖలీల్, బి చరణ్, బి మౌనిక, ఎన్ దీప్తి, కే పూజ, ఎం శాంతి ప్రియ, ఎం రంగమ్మ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 26 నుండి నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు అన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు కే వెంకయ్య, పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.



రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్డు సమీపంలోని ఫుడ్ ప్లాజా హోటల్ వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన దోసపాటి బిక్షాలు (35), బాపట్ల యేసురాజు, కేసర చందు ముగ్గురు బైక్ పై జగ్గయ్యపేట నుండి భోజనం చేద్దామని హైవేకి వచ్చారు. ఈ క్రమంలో విజయవాడ వెళ్లే రోడ్‌లో గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భిక్షాలు అక్కడికక్కడే మృతిచెందాడు. యేసురాజు, చందు తీవ్ర గాయాల పాలయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఇబ్రహీంపట్నంలో...


నందిగామలో...


వత్సవాయిలో...

ప్రజాపోరు... సమస్యలపై నిరసనల హోరు

ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా సిపిఎం ధర్నాలు

ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమాన్ని ఇంటింటికీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు, విద్యుత్ ఛార్జీల భారం, స్మార్ట్‌మీటర్లు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తదితర సమస్యలతో పాటు పెండింగ్‌లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు.

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు అరికట్టడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలు ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు. టిడిపి కూటమి ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రూ.18 వేల కోట్ల భారం ప్రజలపై వేసిందని విమర్శించారు. స్మార్ట్ మీటర్ పెట్టనని చెప్పిన చంద్రబాబు వాటిని పెట్టడం కోసం ప్లాన్ చేస్తున్నారన్నారు. రామచంద్రాపురం గ్రామంలో పెండింగ్ లో ఉన్న నేషనల్ హైవే రోడ్డు పూర్తి చేయాలని, ఏ కొండూరు నుండి విస్సన్నపేట రోడ్డును బాగు చేయాలని కోరారు. కిడ్నీ వ్యాధి విస్తరించకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎ.కమల, మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు, పి. ఆనందరావు, ఎస్.రామకృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి, రామకృష్ణ, సుందరయ్య పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడారు. ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. అనంతరం తహసీల్దార్ సుశీలదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **చందర్లపాడు:** తహశీల్దార్ పాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడారు. **వత్సవాయి:** తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్.హనుమంతరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.రాము, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **కంచికచర్ల:** తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కల్యాణ్ మాట్లాడారు. అనంతరం తహశీల్దార్ జాహ్నవికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం సోమేశ్వరరావు, బి గోపీ నాయక్, బెజ్జం భూషణం పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎ విఠల్ రావు, ఇ కొండలరావు, ఆర్ మల్లిఖార్జునరావు, ఎల్ పార్వతి, ఎ.కామేశ్వరరావు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ గాంధీ సెంటర్లో ధర్నా నిర్వహించారు. సిపిఎం నందిగామ కార్యదర్శి. కె.గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, జి గోపి నాయక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **తిరువూరు:** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, మేకల నాగేంద్రప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంక టేశ్వర్లు, సీనియర్ నాయకులు ఎస్‌వి భద్రం, నూకల సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ లక్ష్మి కల్యాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం పాల్గొన్నారు. **వీరులపాడు:** జుజ్జూరులో బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ కోట కళ్యాణ్, మండల కార్యదర్శి చాట్ల రవి తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, షేక్ గౌస్‌మియా, దంతాల వెంకటేశ్వర్లు, ఎస్ రామనాథం, దాసరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఎ.కొండూరులో...


జగ్గయ్యపేటలో...


తిరువూరులో...


వీరులపాడులో...


రెడ్డిగూడెంలో...

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గంపలగూడెం: 57వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. గంపలగూడెం గ్రంథాలయ ప్రాంగణంలో స్థానిక సర్పంచ్ కే పుల్లమ్మ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం శాఖ ఇంచార్జి సుంకర నాగేశ్వరరావు, ఎంఈఓ డివిడి నరసింహారావు పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక శాఖ గ్రంథాలయంలో మైలవరం సబ్ రిజిస్టార్ యార్లగడ్డ నరసింహారావు, మైలవరం శాఖా గ్రంథాలయం అధ్యక్షురాలు కోయసుధ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైలవరం శాఖ గ్రంథాలయం గౌరవ అధ్యక్షులు నాగిరెడ్డి, టి సురేష్ బాబు, బొడ్డపాటి దాసు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ పట్టణంలో గ్రంథాలయ వారోత్సవాలను టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచూరి రాము ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి మాట్లాడారు. **విస్సన్నపేట:** విసన్నపేట శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ భాను ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, ఎంపీడీవో చిన్న రాట్నాలు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని గ్రేడ్-1 శాఖా గ్రంథాలయంలో పదో వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ప్రారంభించారు.. సీనియర్, జూనియర్స్ విద్యార్థులకు శతక పద్యాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారిణి ఆలేటి ప్రభ, టిడిపి నాయకులు సూర్యదేవర రాంప్రసాద్ పాల్గొన్నారు. **విజయవాడ:** సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు వారోత్సవాలను ప్రారంభించారు. నెహ్రూ జయంతి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, శారదా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్, ఎకెటిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీ నివాసులు, రిటైర్డ్ లెక్చరర్ బి.సావిత్రి, గ్రంథాలయాధికారి పి.సంపత్‌కుమార్ పాల్గొన్నారు. బందర్ రోడ్‌లోని ఠాగూర్ గ్రంథాలయంలో ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, గ్రంథాలయ కార్యదర్శి రవికుమర్, కార్పొరేటర్ బాలస్వామి, సాహితీవేత్త పూర్ణచంద్ర, గ్రంథాలయ అధికారి రమాదేవి పాల్గొన్నారు.


విజయవాడలో...


నందిగామలో...

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి యం.శరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి బి.వెంకటేశ్వరమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఘంటసాల హెచ్‌యం యంపి.పి స్కూల్ శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలను మున్సిపల్ మేనేజర్, కీర్తికుమార్ జీవావత్‌లు గురువారం ప్రారంభించారు. తొలుత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. తెలుగుభాష వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం గ్రేడ్ వన్ గ్రంథాల యంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచి నిడమర్తి సౌజన్య ప్రారంభించారు. గ్రంథాల యాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గన్నె వెంకటరావు, జాస్తి విజయ భూషణ్ కుమార్, న ర్రా సీతారామారావు, చిమట రామారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నాగాయలంక :** స్థానిక బ్రాంచి గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి గ్రంథాలయాధికారి దారా రామకష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .నేటి బాలలే రేపటి పౌరులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** తోట్లవల్లూరులో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారి బాబురావు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 20వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ జీ. వెంకటేశ్వరరావు, ఎంఈఓ 2 సురేష్ లు గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమ య్యాయి. గ్రామ సర్పంచ్ గో రూముచ్చు ఉమా జాతీయ జెండా ఎగురవేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ప్రాధాన్యతను వివరించారు. ఎంపీపీ తుంగల సుమతి దేవి, విజ్ఞాన్ విహార్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ కే నాగ సూర్య తేజ, కె చంద్రశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండా గారాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆమె గురువారం జెండా ఆవిష్కరించి వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి కే. గణేష్ కుమార్ పర్యవేక్షించారు.**ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఆత్కూరు గ్రంథాలయంలో గురువారం సర్పంచ్ ఎస్తేరమ్మ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంబించారు. గ్రందాలయ అభివ్రద్ధి కమిటీ అద్యక్షులు రామ్ కిరణ్, జిల్లాపరిషత్ పాఠశాల తెలుగు పండితులు రాజు, గ్రామ పద్దలు రామ్మోహనరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వలో గ్రామపంచాయతీ సర్పంచ్ తూము


గన్నవరంలో...


ఘంటసాల మండలంలో..

పూర్ణచంద్రరావు విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసి వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం ఒకటి నుండి మూడవ తరగతి అంగన్వాడి విద్యార్థులకు వివిధ వేషాలంకరణలో పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ శాఖ అధికారిణి టి కష్ణ కుమారి పర్యవేక్షించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక శాఖా గ్రంథాలయంలో ఎంపీడీవో విజయసారథి జాతీయ జెండా ఎగరవేసి ప్రారంభించారు. అలాగే అంగలూరు గ్రంథాలయం వద్ద గ్రామ సర్పంచ్ రవికుమార్, ఉపసర్పంచ్ సురేష్ బాబు, శేషుబాబు, నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చిన్నారులు వివిధ వేషధారణతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏజెఎల్ నరసింహారావు , లైన్స్ క్లబ్ సభ్యులు వైపిసి ప్రసాద్, నిమ్మగడ్డ శశికళ గ్రంథాల అధికారి టి వాణి పాల్గొన్నారు.

సముద్ర స్నానాలకు పటిష్ట ఏర్పాట్లు : ఎస్‌పి

ప్రజాశక్తి కోడూరు : కార్తీక పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాల కోసం హంసలదీవి తీరానికి వస్తున్న యాత్రికుల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కష్ణాజిల్లా ఎస్పీ గంగాధర్ రావు అన్నారు. గురువారం సాయంత్రం సముద్ర తీరం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక పోలీసు అధికారుల తో కలిసి ఎస్పీ పరిశీలించారు. ముందుగా సింకు వద్ద నుండి పడవలో సాగర సంగమం వద్దకు చేరుకుని అక్కడ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఎక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్, సీఐ యువకుమార్ , మెరైన్ సీఐ సురేష్ రెడ్డి, ఎస్ఐ కే చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బందరు డీఎస్పీ అబ్దుల్ సుభాన్ తెలిపారు. గురువారం స్థానిక రూరల్ పోలిస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర స్నానాలకు వచ్చే భక్తులు,పర్యాటకులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా 500 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని, స్నానం చేసేందుకు సముద్రం లోపలికి వెళ్లకుండా రెండు విధాలుగా బార్ కేడ్లు, ఎండీఅర్ఎఫ్, గజ ఈతగాళ్లను, గస్తి నిర్వహించేందుకు బోట్లను,ఫైర్ సిబ్బందిని, ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఏసుబాబు, సత్యనారాయణ,శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఎంపికైన క్రీడాకారులతో నాగరాజు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : కత్తిసాములో గన్నవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు నలుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పి. ఉమాదేవి బుధవారం పత్రికలకు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎమ్.పి. సి చదువుతున్న బస్సే శ్రీ దుర్గ శాబర్ విభాగంలో, పుట్టా కీర్తి ఫోయిల్ విభాగంలో, బారోతు మేఘన ఇప్పి విభాగంలో జూనియర్ ఇంటర్ ఎం.పి.సి అభ్యశిస్తున్న ఈడే సాహితి ఇప్పి విభాగం లో పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించడంతో సెలక్షన్ కమిటీ రాష్ట్ర స్థాయి పోటీలకి ఎంపిక చేసినట్లు ఉమాదేవి తెలిపారు. ఈ నెల 26 నుండి 28 వరకు నంద్యాలలో జరిగే 68 వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల అండర్ 19 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో శ్రీ దుర్గ, కీర్తి, మేఘన, సాహితి కష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని ఉమాదేవి తెలిపారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రామ పంచాయతీల అభివృద్ధికి అధికారులు, సర్పంచులు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తేనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ తుంగల సుమతి దేవి సూచించారు. ఏపీ పంచాయతీ రూరల్ డెవలప్మెంట్ గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్‌పై మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, డ్వాక్రా సంఘాల ఈవోల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో ఎం మరియాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాపట్ల ట్రైనింగ్ కళాశాలకు చెందిన కే శ్రీనివాసరావు, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎన్ అరుణ కుమారి, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉయ్యూరు : పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు నగరపంచాయతీ పరిధి 6, 8 వార్డుల్లో సీసీరోడ్లు, డ్రైన్ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. చైర్మన్ వి. సత్యనారాయణ, వైస్ చైర్మన్ సురేశ్, కౌన్సిలర్లు మదన్, బేగ్, మాజీ చైర్మన్లు పూర్ణచంద్రరావు, ఖుద్దూస్, జయదేవ్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల పోటీల్లో ఎస్ఆర్‌జిఇసి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఈ నెల 11,12 తారీఖులలో జెయన్‌టి యూనివర్సిటి, కాకినాడ వారు నిర్వహించిన అంతర్ కళాశాలల పోటీల్లో తమ విద్యార్థినీ విద్యార్థులు మహిళల ఓవరాల్ చాంపియన్ షిప్ ట్రోపి కైవసం చేసుకున్నారని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బుర్రా కరుణ కుమార్ తెలిపారు. ఇందులో కె.అనిత జావలిన్ త్రో, డిస్కస్ త్రో 400 మీటర్ల రిలేలో బంగారు పతకాలు, కె.పూజిత షాట్ పుట్ లో బంగారు పతాకం, జావలిన్ త్రో లో రజత పతకం, వి.గ్రేస్ విజయ 400 మీటర్ల రిలే లో బంగారు పతాకం, కె.నవ్య ట్రిపుల్ జంప్‌లో బంగారు పతాకం, కె.లావణ్య, 400 మీటర్ల రిలేలో బంగారు పతాకం, పి.పద్మ షాట్ పుట్‌లో వెండి పతకం. కె.విజయ వర్మ 800 మీటర్లు, 5000 మీటర్ల పరుగులో వెండి పతకాలు, పి.వంశి రామ్ పది వేల మీటర్ల పరుగులో వెండి పతకాలు సాధించారన్నారు. అలాగే జె.యన్ టి యానివర్శిటీ సెయింట్ ఆన్స్ చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 13వ తారీఖున నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటిలలో తమ కళాశాలకి చెందిన మహిళలు 8 పతకాలు సాధించి ఓవరాల్ ఛాంపియన్ రన్నర్స్ ఆఫ్ ట్రోఫీ ని కైవసం చేసుకున్నారన్నారు.

రక్తదానం శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-గన్నవరం : రక్తదానం అంటే ప్రాణదానమే అని ఎన్‌టిటిఎఫ్ ప్రిన్సిపాల్ డి. మహేందర్ పేర్కొన్నారు. ఎన్‌టిటిఎఫ్ 65 వ ఫౌండేషన్ డే సందర్భంగా దావాజీ గూడెం లోని ఎన్‌టిటిఎఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో గురువారం లయన్స్ క్లబ్ గన్నవరం సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది 40 మంది రక్త దానం చేశారు. మహీధర్ మాట్లాడుతూ రక్తం లేక ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తం ఇచ్చి వారి ప్రాణాలు నిలపాలన్నారు. యువకులు ఏడాదికి రెండుసార్లు రక్తదానం చేయవచ్చన్నారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, దండమూరి శ్రీనివాస రావు, సెక్రటరీ శ్రీరామ్ శ్రీనివాస్, ఎం ఎల్ ఎస్ కే ప్రసాద్, చెరుకూరి. షీలా, సంజీవ రెడ్డి, వినోద్ కుమార్, ఎన్ టి టి ఎఫ్ ప్రిన్సిపాల్ డి. మహీధర్, మేనేజర్ కె. పద్మజ పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

వీక్యూబ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి,-గుడ్లవల్లేరు : వీక్యూబ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని డివైఈవై పద్మారాణి అన్నారు. వీ క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశం మొట్ట మొదట ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రు పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవ వేడుకలు ఎంఈఓ 1 జి.జగన్ మోహన్ రావు, ఎంఈఓ 2 జి.గోపాలరావు సహకారంతో విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా గుడివాడ డివిజన్ విద్యాశాఖ అధికారిని పద్మారాణి, వీ క్యూబ్ ఫౌండర్ వీర రాఘవులు, స్టాలిన్ మాస్టర్, కేశన మహేష్‌లు మాట్లాడారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఎస్సెస్మెంట్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అతిథులు గ్రామసర్పంచ్ రవికుమార్, ఉప సర్పంచ్ సురేష్, గ్రామ పెద్దలు శేషుబాబు ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్, వీక్యూబ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కంకిపాడు : మండలంలోని ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూనివర్సల్ కేన్సర్ స్క్రీనింగ్‌ను ఎంపిపి నెరుసు రాజ్య లక్ష్మి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లపై అవగాహన కలిగి ఉండాలని, వీటికి పరీక్షలు నిర్వహి స్తున్నట్లు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. వైద్యాధికారి డా.సంతోష చంద్రిక మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతిఒక్కరికీ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, దీనిపై ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారన్నారు. .ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ లాం. సోనియా, డా.అంజు,డా.సాయి నిఖిత , ఎంపిహెచ్ఇఓ కష్ణారావు, సూపర్వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఆహారపు అలవాట్లు, వ్యాయామంతో షుగర్ వ్యాధిపై తీసుకోవడం జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంచవచ్చని వీరంకిలాకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అఖిల అన్నారు. గురువారం వీరంకిలాకు పిహెచ్‌సిలో షుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణమోహన్, హెల్త్ విజిటర్ దేవకమలం తదితరులు పాల్గొన్నారు. **పజాశక్తి - గుడివాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం కోసం ఇంటింటికి వచ్చి నిర్వహించే ఆరోగ్య పరీక్షలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి



పమిడిముక్కల మండలంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక 6వ వార్డులోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలసి రావి అందరికి క్యాన్సర్ పరీక్షలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుదర్శనబాబు, టిడిపి నాయకులు, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



గుణాత్మక విద్యతోనే ఉన్నత సమాజం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: తరగతి గదిలో బోధించే పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులు భవిష్యత్తులో సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదిగేందుకు నైతిక విలువలు, దేశభక్తి, దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని ఎన్టీఆర్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి ఎ.వెంకటరత్నం అన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని ఎనికేపాడు విజ్ఞాన విహార ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గురువారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బాల బాలికలు చిన్నతనం నుంచే విశాలవంతమైన భావజాలాన్ని కలిగి ఉండాలన్నారు. కుల, మతాలు లేని సమాజం కోసం ప్రతి విద్యార్థి తన వంతు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శారీరక క్రీడాంశాలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విద్యా భారతి ప్రాంత సంఘటన కార్యదర్శి కన్నా భాస్కర్, పారిశ్రామికవేత్త పి. ప్రకాశరావు, ఏపీ ట్రాన్స్కో ఉద్యోగి కె.కామేశ్వరదేవ్, కె.పద్మావతి, సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.శైలజ పర్యవేక్షించారు.

‘అను’లో షుగర్‌కు ఆధునిక చికిత్సలు

డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ ప్యాకేజీ విడుదల

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ: ఆధునిక చికిత్సలు అందించడంలో అగ్రగామిగా ఉన్న అను హాస్పిటల్‌లో



డయాబెటిక్ రివర్సల్ ట్రీట్మెంట్ ద్వారా ఇప్పుడు షుగరు పూర్తి స్థాయిలో కంట్రోల్ చేయడం సులువని హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ డయాబెటాలజిస్ట్ డా. కె.శ్రీదేవి అన్నారు. గురువారం స్థానిక సూర్యారావుపేటలోని ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రివర్సల్ ట్రీట్మెంట్‌ను ఇవ్వడం ద్వారా మధుమేహాన్ని కంట్రోల్ చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. సూర్యారావుపేట అను హాస్పిటల్‌లో, ఎనికేపాడు అను న్యూరో కార్డియాక్ సెంటర్‌లో, అను మై బేబీలో రిజిస్ట్రేషన్స్ పొందిన వారికీ మొదటి మూడు రోజులు ఉచిత కన్సల్టేషన్, అన్ని రకాల టెస్టులపై 20 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ ప్యాకేజిని రూ.1499కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ ప్యాకేజి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో డా. ఎస్.కిరణ్ కుమార్, డా.రిజ్వాన్, డా.రవికిరణ్, డా.భవానిశంకర్ పాల్గొన్నారు.

సమగ్ర అవగాహనకు పుస్తకం దోహదం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రపంచం గురించిన సమగ్ర అవగాహన పొందడానికి పుస్తకం సోపానంగా నిలుస్తుందని కృష్ణా యూనివర్సిటీ రెక్టార్, ఆంధ్రప్రదేశ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ గౌరవ కార్యదర్శి ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావు అన్నారు.



కొత్తపేటలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వారి ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషిలో ఒత్తిడి తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని పెంచడానికి పుస్తకం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాస్, ఎస్‌కేపివి హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, గ్రంథాలయ విభాగాధిపతి వై శ్రీనివాసరాజు, తెలుగు అధ్యాపకులు డాక్టర్ జెవీ చలపతిరావు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో వ్యక్తిత్వ వికాసం

పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఎంఎల్‌ఎ బుద్ధప్రసాద్



పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఎల్‌ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: పుస్తక పఠనంతోనే ఆలోచనలు పెరిగి వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను గురువారం ఆయన ప్రారంభించారు. విజయవాడ సివిల్ కోర్టులు ఎదురుగా ఉన్న సొసైటీ భవనంలోని వేమూరి అనిల్ కుమార్ స్వాతి వేదికపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జీవిత చరిత్ర తనను సాహిత్యంపై ఆసక్తి కలిగించిందన్నారు. నెహ్రూ స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. ప్రముఖ సాహితీవేత్త వాడ్రేవు వీరలక్ష్మిదేవి మాట్లాడుతూ సాహితీవేత్తలు ప్రజల వద్దకు వెళ్లి నేరుగా సాహిత్యం గురించి చెప్పడం జరగదన్నారు. పూర్వం న్నయ్య, తిక్కన, పోతన వంటి కవులు రాసిన సాహిత్యాన్ని కొంత మంది పౌరాణికులు పాటలు, పద్యాలు, నాటకాలు రూపంలో గ్రామాల్లో ప్రచారం చేయటం వల్లనే అవి ప్రాచుర్యం పొందాయన్నారు. నేడు సాహిత్యం గురించి ప్రజలకు తెలియజెప్పే వారు కరువయ్యారని, దీంతో సాహిత్యంపై నేటితరానికి ఆశక్తి తగ్గుతుందన్నారు. విశ్రాంత తెలుగు పండితులు, సాహితీవేత్తలు ఆ బాధ్యతను తీసుకుని సాహిత్య విలువల్ని ప్రజలు వివరిస్తే బాగుటుందని అభిప్రాయపడ్డారు. ఈ సభకు విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ వ్యవస్థాపక సభ్యుడు ఎస్.వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. అతిథులకు సొసైటీ కార్యదర్శి కె.లక్ష్మయ్య స్వాగతం పలికారు. కోశాధికారి లక్ష్మీ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవాధ్యక్షుడు బెల్లం బాబ్జి, ఉపాధ్యక్షుడు జేపీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గోళ్ల నారాయణరావు, ఎన్.శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

17న విజయవాడ మారథాన్

- 5కె ,10కె, 21కె పరుగు నిర్వహణ
- టీషర్ట్, మెడల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటంతో పాటు నడకను అలవాటు చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 17న విజయవాడ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ‘శ్రీరామ ఫైనాన్స్ విజయవాడ మారథాన్’ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మణిదీపక్ తెలిపారు. విజయవాడ మారథాన్‌కు సంబంధించి ఎంజి రోడ్డులోని ఓ హోటల్‌లో టీషర్ట్, మెడల్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ నాగేంద్ర, జనరల్ మేనేజర్ ఫణికుమార్ ఆవిష్కరించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా విజయవాడ మారథాన్‌కు తాము స్పాన్సర్లుగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. మణి దీపక్ మాట్లాడుతూ ఇప్పటివరకు విజయవంతంగా ఎనిమిది మారథాన్ నిర్వహించామని తొమ్మిదవ మారథాన్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఇందులో భాగంగా 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 21 కిలో మీటర్ల పరుగు ఉంటుందని తెలిపారు.



మారథాన్ జింఖానా గ్రౌండ్ వద్ద ప్రారంభమై బిఆర్‌టిఎస్‌రోడ్డు నందు జరుగుతుందని అన్నారు.మారథాన్ సందర్భంగా లత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పూర్తి వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. నాగేంద్ర మాట్లాడుతూ వి మారథాన్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్, మెడల్ ఇవ్వనున్నామని అలాగే ప్రతి విభాగంలోనూ విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. www.Vijayawada runners.com ద్వారా గాని లేదా 7815 955 123 లేదా 9885 359 330 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఈ నెల 16 వ తేదీన జింఖానా గ్రౌండ్స్‌లో మారథాన్ కిట్ అందచేస్తారని అన్నారు.



చెస్‌లో సిఆర్ రెడ్డి, పివిపి సిద్ధార్థలకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడ సెంట్రల్ జోన్ చెస్ (మెన్, ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ చెస్ మెన్స్ విభాగంలో సర్ సిఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రథమ స్థానంలోనూ, ఉమెన్స్ విభాగంలో ప్రథమ స్థానంలో పివిపి సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలు నిలిచాయి. 13, 14 తేదీలు (రెండు రోజులపాటు) యూనివర్సిటీ సెలెక్షన్ ట్రైల్స్- (2024-25) విజయవాడలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్‌లో జేఎన్‌టియు కాకినాడ టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జిపి రాజు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జాన్సన్ పర్యవేక్షణలో చెస్ టోర్నమెంట్ మరియు యూనివర్సిటీ సెలక్షన్ ట్రైల్స్‌ను ఈ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భ:ంగా సెలక్షన్స్ కమిటీ చైర్మన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణ కుమార్ చెస్ టోర్నమెంట్‌లో గెలుపొందిన కళాశాలలను ప్రకటించారు. మెన్స్ విభాగంలో సర్ సిఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రథమ స్థానంలోనూ, వీ.ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ ద్వితీయ స్థానంలోనూ, ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ తతీయ స్థానంలోనూ నిలువగా, చెస్ ఉమెన్స్ విభాగంలో ప్రథమ స్థానంలో పివిపి సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ద్వితీయ స్థానంలో ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజ్, తతీయ స్థానంలో పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ గెలుపొందాయని తెలిపారు. వీరు జేఎన్‌టియుకె తరఫున డిసెంబర్ 4 నుండి 7 వరకు చెన్నై వెల్ టెక్ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ చెస్ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సిఏ అమర సుధీం, ట్రెజరర్ కాజా రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ పతంజలి శాస్త్రి, డాక్టర్ కె సురేష్ బాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్ మణికంఠ పాల్గొన్నారు.

‘హరివిల్లు’ విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 10న ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యాన ఎస్‌బిఐ లైఫ్ సౌజన్యంతో నిర్వహించిన ‘హరివిల్లు’ చిన్నారుల రంగుల పండుగలో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. రంగుల పండుగలో విజయవాడ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల నుండి వందకుపైగా పాఠశాలల నుండి 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాఘవయ్య పార్క్ ఎదురుగా వున్న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచిత ప్రవేశంతో ఏర్పాటు చేసిన ఈ చిత్ర లేఖన పోటీలు 3 గ్రూపులు గా జరిగాయి. సబ్ జూనియర్స్ (1,2,3 తరగతులు) ఇచ్చిన చిత్రానికి రంగులు వేశారు. జూనియర్స్ (4,5,6 తరగతులు) చిత్రంలో కొంత భాగం ఇవ్వగా.మిగిలినది వారు పూర్తి చేసి రంగులు వేశారు. సీనియర్స్:(7,8,9,10 తరగతులు) వారి ముందు ఉంచిన వస్తువులను చూసి, వాటిని అద్భుతంగా చిత్రించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గవర్నరుపేట బాలోత్సవ్ భవనంలో గురువారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు శేషబ్రహ్మం గారు మాట్లాడుతూ పిల్లలో సజనాత్మకత పెంచేలా రూపొందించిన హరివిల్లు కార్యక్రమం ముందుముందు ఇంకా కొనసాగాలని ఆకాంక్షించారు. 64 కళలు.కామ్ కళా సాగర్, మాకినేని బాసవ పున్నయ్య విజ్ఞాన కేంద్ర కార్యదర్శి పిన్నమనేని మురళీ కష్ణ, ఎస్‌బిఐ లైఫ్ అధికారులు జి .నరేష్ బాబు, ఎస్.అరుణ్ కుమార్, ఎస్.జానీబాషా, ప్రముఖ కవి అనిల్ డేనీ అతిథులుగా వచ్చి గెలుపొందిన పిల్లలను అభినందించారు. సభలో ఆరుద్ర గారి కాబోయే



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

కథకులకు పనికి వచ్చే చిట్కాల పుస్తకాన్ని విజేతలైన బాల బాలికల ద్వారా ఆవిష్కరించారు. దీని ప్రతులను అధితులకు, పిల్లలకు అందజేశారు. ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్ష కార్యదర్శులు సునీల్ కుమార్, మల్లిక్, అరసవల్లి గిరిధర్, రమేష్ అర్కాల, శ్రావణ కుమార్, నారాయణ రావు, సంధ్య, చంద్రిక, జాషువా సాంస్కృతిక వేదిక బాధ్యులు గుండు నారాయణ రావు పాల్గొన్నారు.